ఆంధ్రజ్యోతి
గుంటూరు
జిల్లా వార్తలు

గురువారం 2 అక్టోబరు 2025

దసరా దూకుడుకు గాంధీ జయంతి కళ్లెం 8లో..



అంబరం.. దసరా సంబరం

● వాడవాడలా అమ్మవారి విగ్రహాలు ● నేటితో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల ముగింపు ● ఈ ఏడాది 11 రోజులు నవరాత్రులు ● ఉత్సవ విగ్రహాల ఊరేగింపునకు సన్నాహాలు ● మార్కెట్లో అమ్మకాల సందడి...

గుంటూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో దసరా సంబరాలు అంబరాన్నంటాయి. వినాయక చవితి పందిళ్ల మాదిరిగానే ఈ దఫా అమ్మవారి విగ్రహాలు వాడవాడలా ఏర్పాటు చేసి, సామూహికంగా దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించారు. సాధారణంగా తొమ్మిది రోజుల పాటు శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది శాస్త్రం ప్రకారం 11 రోజుల పాటు శరన్నవరాత్రి మహోత్సవాలను వేద పండితుల సూచనల మేరకు నిర్వహిస్తున్నారు. గురువారం దసరా సందర్భంగా ఆలయాలు రంగురంగుల విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా వెలుగొందుతున్నాయి. అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.


● మార్కెట్లో దసరా అమ్మకాల సందడి



మార్కెట్లో రెండు రోజుల ముందు నుంచే దసరా అమ్మకాల సందడి నెలకొంది. దసరా పర్వదినానికి పూలు, పండ్లు కొనుగోలు చేసేందుకు వచ్చిన కొనుగోలుదారులతో గుంటూరు పట్టణంలో శంకర్‌విలాస్ సెంటర్, మార్కెట్ సెంటర్, కొరిటపాడు, బృందావన్ గార్డెన్స్, చుట్టుగుంట సెంటర్, గుజ్జనగుండ్ల సెంటర్లలో కోలాహలం నెలకొంది. ఇదే అదునుగా పూల ధరలకు రెక్కలొచ్చాయి. బంతి పూలు మూర రూ.20ల నుంచి రూ.15, మల్లె పూలు రూ.50ల నుంచి రూ. 60 వరకు విక్రయిస్తున్నారు.

● వైభవంగా ఉత్సవాలు..

జిల్లాలోని తెనాలి, పొన్నూరు, మంగళగిరి పట్టణాలతో పాటు గుంటూరులోని శ్రీకన్యకాపరమేశ్వరి, శ్రీ వాసవీ కన్యకా పర మేశ్వరి, చుట్టుగుంట పోలేరమ్మ తల్లి, సంగడిగుంట కన కదుర్గమ్మ తల్లి, బృందావన్ గార్డెన్స్, బ్రాడీపేట, వసం తరాయపురం, కొరిటపాడు, పాత గుంటూరులోని అనేక ఆలయాల్లో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవం గా నిర్వహించారు. అమ్మవారు గత నెల 22 నుంచి రో జుకో అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గుం టూరులోని పెద్దపులి సందులో గోల్డ్ మర్చంట్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో మహిషాసుర మర్దినిగా అమ్మవారు దర్శనమిచ్చారు. సంగడిగుంటలోని కనకదుర్గమ్మ ఆలయం ఎదుట టర్పాలిన్ పట్టాలతో కొలను ఏర్పాటు చేసి, తెప్పోత్సవం నిర్వహించ నున్నారు. చుట్టుగుంట పోలేరమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించనున్నారు.



గుంటూరులో మహిసాసురమర్దినిగా దర్శనమిస్తున్న అమ్మవారు

ఆటో డ్రైవర్ల సేవలో..

- రూ.15 వేల లబ్ధికి అర్హులు 13,193 మంది
- జాబితా సచివాలయాల్లో ప్రదర్శన
- 4న విజయవాడలో సీఎం సభకు లబ్ధిదారులు

8లో..

చెత్త సేకరణలో గుంటూరు నంబరు 1

8, 10 స్థానాల్లో బాపట్ల, పల్నాడు ● ఐవీఆర్ సర్వేలో వెల్లడి

దసరా దూకుడుకు గాంధీ జయంతి కళ్లెం

● మూత పడిన బార్లు, వైన్లు
● ఉమ్మడి జిల్లాలో రూ 8.75 కోట్ల అమ్మకాలకు గండి

గుంటూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దసరా పర్వ దినం, మహాత్మా గాంధీ జయంతి పర్వదినాలు ఈ ఏడాది ఒకే రోజు రావడంతో మందుబాబుల గొంతులో వెలక్కాయ పడినట్టయింది. దసరా పండగ అంటేనే ప్రజల్లో ముఖ్యంగా మందుబాబుల్లో ఎంతో ఖుషి నిండుకుంటుంది. అయితే దసరా రోజునే మ హాత్మాగాంధీ జయంతి కూడా రావటంతో ఎక్సైజ్‌శాఖ డ్రైడే నిబంధన ప్రకారం వైన్‌లు, బార్‌లలో 1వ తేదీ రాత్రి నుంచి 3వ తేదీ ఉద యం వరకు అమ్మకాలను నిషేధించింది. గాంధీ జయంతి రోజు మాంసాహా రంపై కూడా ఆంక్షలు ఉండటంతో మం దుతో పాటు, మాంసం కూడా ఉండని పరిస్థితి నెలకొంది.


గుంటూరులో వైన్ షాపుల వద్ద మందుబాబుల కొనుగోళ్ల కోలాహలం

ముందే కొని దాచుకున్న పలువురు మందుబాబులు

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది దసరా, గాంధీ జయంతి పండుగలు ఒకేరోజు వచ్చాయి. గతేడాది దసరా రోజు మద్యం అమ్మకాలు గుంటూరు జిల్లాలో రూ. 6 కోట్లు జరగ్గా, పల్నాడు జిల్లాలో రూ. 4.5 కోట్ల అమ్మకాలు జరిగాయి. రెండు జిల్లాల మీద గత ఏడాది రూ. 10.50 కోట్ల అమ్మకాలు జరిగాయి. గురువారం డ్రై డే కా వడంతో గుంటూరు, పల్నాడు జిల్లాలో నిబంధన ప్రకా రం మొత్తం 393 బార్లు, వైన్లు మూతపడ్డాయి. దాంతో పలువురు మద్యం బాబులు బుధవారం రోజే దసరా పం డుగకు అవసరమైన మద్యాన్ని ముందస్తుగా కొనుగోలు చేసి దాచుకున్నారు. కొందరు ముందస్తుగా కొనుగోలు చేసినప్పటికీ చాలా మంది మద్యం బాబులు ముందుగా మేలుకోలేదు. దీంతో ఈ రెండు జిల్లాల్లోనే ఇంచుమించు రూ.8.75 కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోనుంది.

చెత్తసేకరణలో గుంటూరు నంబరు 1

గుంటూరు సిటీ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు గుంటూరు జిల్లా అధికారులు చేస్తున్న కృషికి గుర్తింపు లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ అంశం పై నిర్వహించిన ఐవీఆర్ సర్వేలో జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. కొన్ని నెలలుగా ఈ సర్వేలో నంబరు వన్ స్థానంలోనే కొనసాగుతున్న గుంటూరు జిల్లా ప్రతిసారి మెరుగైన ఫలితం సాధిస్తోంది. ప్రతి సర్వేలోనూ జిల్లా ప్రజల సంతృప్తి శాతం పెరుగుతోంది. 'మీ ఇంటి నుంచి చెత్త సేకరణ జరుగుతోందా? వారానికి కనీసం రెండు సార్లు ఇంటికి వచ్చి చెత్తను తీసుకెళ్తున్నారా?' అనే రెండు ప్రశ్నలతో ఐవీఆర్‌ఎస్ (ఇంటరాక్టీవ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం)సర్వే నిర్వహిస్తున్నారు. ఆగస్టులో నిర్వహించిన సర్వేలో గుంటూరు జిల్లాలో 75 శాతం సంతృప్తి కనిపించగా, సెప్టెంబరులో 76శా తం నమోదైంది. మిగిలిన జిల్లాలు కేవలం 71 శాతం సంతృప్తికి మాత్రమే పరిమితం అయ్యాయి. 66.9 శాతంతో బాపట్ల జిల్లా 8వ స్థానం దక్కించు కోగా.. 65.5 శాతం సంతృప్తితో పల్నాడు 10వ స్థానంలో నిలిచింది.


పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న జడ్పీ సీఈఓ వీర్ల జ్యోతిబసు

ఇది అందరి కృషి ఫలితం : సీఈఓ వీర్ల జ్యోతి బసు

కొన్ని నెలలుగా చెత్త సేకరణ అంశంలో గుంటూరు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుస్తోందని జడ్పీ సీఈఓ వీర్ల జ్యోతి బసు తెలిపారు. దానిని కాపాడుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి, పారిశుధ్య కార్మికుల నిరంతరం కృషి వల్లే ఈ విజయం దక్కిందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి బీవీ నాగసాయికుమార్ ప్రతి రోజూ ఒక గ్రామానికి వెళ్లి పారిశుధ్య పనులను పర్యవేక్షి స్తున్నారన్నారు.

ఘనంగా ముగిసిన చెస్ చాంపియన్‌షిప్


విజేతలకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ లావు రత్తయ్య

గుంటూరు (విద్య), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): క్రీడాకా రులకు గెలుపు ఒక క్షణికానందమని, ఓటమి ఒక పాఠశాల లాంటిదని విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య అన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీలో నిర్వహించిన "62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు" బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా లావు రత్తయ్య మాట్లాడుతూ క్రీడాకారులు జయపజయాలను అధిగమిస్తూ ముందుకు సాగాలన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. తమిళనాడుకు చెందిన గ్రాండ్ మాస్టర్ ఇనియన్ పా మొదటి స్థానంలో నిలిచి రూ.6 లక్షల నగదు బహుమతి, మెమోంటో అందుకోగా, కేరళకు చెందిన 15 ఏళ్ల ఇంటర్నేషనల్ మాస్టర్ హెచ్.గౌతమ్ కృష్ణ రెండో స్థానంలో నిలిచి రూ.5 లక్షల నగదు బహుమతి, మెమోంటో అందుకున్నాడు. కార్యక్రమంలో చీఫ్ ఆర్బిటార్ ఆర్.అనంతరామ్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ ఛైర్మన్ సీహెచ్ ఏఆర్‌కే వర్మ, ఆలిండియా చెస్ ఫెడ రేషన్ జాయింట్ సెక్రటరీ ముయాంటీయా, ఆంధ్ర చెస్ అసోసియేషన్ సెక్రటరీ కే.జగదీష్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ కేవీవీ శర్మ పాల్గొన్నారు.

నిజాంపట్నం హార్బర్‌లో మూడో నంబర్ ప్రమాద హెచ్చరిక

రేపల్లె, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): నిజాంపట్నం హార్బర్‌లో మూడో నంబర్ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో సముద్రంలో అలల ఉధృతి ఎక్కువగా ఉంటుందని, ఈదురు గాలులతో భా రీవర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు తక్షణమే ఒడ్డుకు చేరాలని అధికారులు వాకీటాకీల ద్వారా సమా చారం అందించారు. సముద్రతీర ప్రాంతంలోని గ్రామాల్లోని ప్రజలు మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని సూచించారు.

జూనియర్ వరల్డ్‌కప్ షూటింగ్‌లో ముఖేష్‌కు స్వర్ణ పతకం


స్వర్ణ పతకంతో ముఖేష్ (మధ్యలో)

గుంటూరు (క్రీడలు), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జూనియర్ వరల్డ్‌కప్ షూటిం గ్ పోటీలలో గుంటూరుకు చెందిన నేలవల్లి ముఖేష్ స్వర్ణ పతకంతో మెరిశాడు. ఈ నెల 24 నుంచి ఢిల్లీలో ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ వరల్డ్‌కప్ షూటింగ్ పోటీలు జరు గుతున్నాయి. 25 మీటర్ల పిస్టల్ జూనియర్ మెన్ విభాగంలో మంగళ వారం తొలి రౌండ్ అయిన ప్రెసిషన్ స్టేజిలో 289/300 స్కోరు సాధించిన ముఖేష్ బుధవారం జరిగిన ర్యాపిడ్ ఫైర్ స్టేజిలో 296/300 స్కోరు సాధించి మొత్తం 585/600 పా యింట్లతో గోల్డ్ మెడల్ గెలుచుకున్నాడు. న్యూట్రల్ అథ్లెట్‌గా ఈ వరల్డ్‌కప్‌లో పోటీ చేసిన రష్యాకు చెందిన అలెగ్జాండర్ కొవలేవ్ 577/600 పాయింట్లతో రజత పతకాన్ని, భారత్‌కు చెందిన సాహిల్ చౌదరి 573/600 పాయింట్లతో కాంస్య పతకాన్ని గెలుపొందారు. ముఖేష్‌కు ఈ జూనియర్ వరల్డ్‌కప్‌లో ఇది రెండో పతకం. సోమవారం 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో అతడు రజత పతకాన్ని గెలుపొందాడు.

ప్రభుత్వాస్పత్రిలో వృద్ధుల కోసం జిరియాట్రిక్ వార్డు

● ప్రారంభించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

గుంటూరు మెడికల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో వృద్ధుల కోసం ప్రత్యేకంగా జిరియాట్రిక్ వార్డును కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా బుధవారం ప్రారంభించారు. ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవంలో భాగంగా ఆసుపత్రిలో 15 బెడ్‌లతో వార్డును ఏర్పాటు చేశారు. ఈ వార్డులో జనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్లు వైద్య సేవలు అందిస్తారు. ఈ సందర్భంగా వార్డులో చికిత్స పొందుతున్న పలువురు వృద్ధులకు కలెక్టర్ అన్సారియా పండ్లను పంపిణీ చేశారు. అనంతరం డెంటల్ విభాగంలో రూ.1.20 లక్షలతో ఏర్పాటు చేసిన రేడియో విడీయోగ్రాఫి ఎక్స్‌రే యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో పలు వార్డులను కలెక్టర్ తనిఖీలు చేశారు. ఆమె వెంట సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి పాల్గొన్నారు.


వృద్ధుడికి పండ్లు అందజేస్తున్న కలెక్టర్ అన్సారియా

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.25 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	128, 137, 148
చికెన్ విత్ స్కిన్(కిలో)	240.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	250.00

ఆటో డ్రైవర్ల సేవలో..

● రూ.15 వేల లబ్ధికి అర్హులు 13,193 మంది
● జాబితా సచివాలయాల్లో ప్రదర్శన
● 4న విజయవాడ సీఎం సభకు లబ్ధిదారులు

గుంటూరు సిటీ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లాలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం అర్హుల జాబితా సిద్ధమైంది. 13,193 మంది ఆటో డ్రైవర్లు అర్హులుగా అధికారులు తేల్చారు. అలాగే 14,755 మంది అనర్హులను గుర్తించారు. ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు ప్రభుత్వం రూ. 15వేలు ఆర్థిక సాయం అందించనుంది. అర్హుల జాబితా తయారు చేసేందుకు యంత్రాంగం రెండు వారాలుగా తీవ్ర కసరత్తు చేసింది. గత ప్రభుత్వ హయాంలో ఇదే పద్ధతిలో లబ్ధి పొందిన వారి జాబితా పరిశీలించి, కొత్తగా నమోదైన డ్రైవర్లకూ పథకం వర్తించేలా అన్ని ఏర్పాట్లు చేశారు.

పాత, కొత్త కలయిక..జాబితా

గుంటూరు జిల్లాలో మొత్తం 29,510 మంది ఆటో డ్రైవర్లు ఉన్నారు. ఇందులో గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకంలో లబ్ధిదారులు 18,132 మంది, కొత్త వారు 11,378 మంది ఉన్నారు. గత లబ్ధిదారుల్లో 8,150, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో 5,043 మంది అర్హులుగా తేల్చారు. పాత వారిలో 9,982, కొత్త వారిలో 6,335 మంది అనర్హులుగా గుర్తించారు. పాత లబ్ధిదారులతో ఈ-కేవైసీ చేయించారు. అర్హులు, అనర్హుల జాబితాలను అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శించాలని జడ్పీ డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ సిబ్బందిని ఆదేశించారు.

సీఎం సభకు లబ్ధిదారులు

- చొప్పర కృష్ణ, డిప్యూటీ సీఈఓ, జడ్పీ



ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని ఈ నెల 4న సీఎం చంద్రబాబు నాయుడు విజయవాడ లో ప్రారంభించనున్నారు. జిల్లాకు చెందిన లబ్ధిదారులను ఈ కార్యక్రమానికి తీసుకెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లాకు 25 బస్సులు కూడా కేటాయించారు.

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

ఫిర్యాదులను సత్వరం పరిష్కరించేలా కార్యాచరణ రూపొందించండి

● జిల్లా ఎస్పీకి మంత్రి లోకేశ్ సూచన


మంత్రి నారా లోకేశ్‌ను మర్యాద పూర్వకంగా కలసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఫిర్యాదులను సత్వరం పరిష్కరించే విధంగా సమర్థవంతమైన కార్యాచరణను రూపొందించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌కు మంత్రి నారా లోకేశ్ సూచించారు. బుధవారం మంత్రి లోకేశ్‌ను ఎస్పీ వకుల్ జిందాల్ ఉండవల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రి లోకేశ్ ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో కొత్త విధానాలతో ముందుకు సాగాలని ఎస్పీకి మంత్రి లోకేశ్ సూచించారు.

ఒక రోజు ముందే పండగ..!

● ఒకటో తేదీనే 95 శాతం మందికి పింఛన్ల పంపిణీ

గుంటూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఒక రోజు ముందే పండుటాకులు, వితంతువులు, దివ్యాంగుల కళ్లలో దసరా పండుగ సంతోషం కనిపించింది. అధికారులు ఒకటో తేదీనే 95 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో బుధవారం తెల్లవారుజామున ఆరున్నర గంటల నుంచే పింఛన్ల పంపిణీ మొదలయింది. సచివాలయ సిబ్బంది ఉదయం నుంచే పింఛన్ల పంపిణీ మొదలు పెట్టారు. చాలా చోట్ల స్థానిక ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. కాగా, బుధవారం సాయంత్రం ఏడు గంటలకు బాపట్ల జిల్లాలో 94.15 శాతం మందికి, గుంటూరు జిల్లాలో 93.95 శాతం మందికి, పల్నాడు జిల్లాలో 93.5 శాతం మందికి పింఛన్లు అందజేశారు.

రక్తదానం మహోన్నత సేవ : డీఎంహెచ్‌వో

గుంటూరు మెడికల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రక్తదానం మహోన్నత సేవ అని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం "జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో రోటరీ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డీఎంహెచ్‌వో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యువత ప్రజలు అపోహలు వీడి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు నిర్వహించిన మాస్టర్ మైండ్స్ టీజేపీస్, మలినేని ఇంజనీరింగ్, సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలల ప్రతినిధులకు డీఎంహెచ్‌వో ప్రశంసా పత్రాలను అందజేశారు.


ప్రశంసా పత్రాలు అందజేస్తున్న డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

డ్రెయిన్లలో వ్యర్థాలు నిలవకుండా శుభ్రం చేయాలి

● కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలో అంతర్గత డ్రైన్లలో వ్యర్థాలు నిల్వకుండా ప్రజారోగ్య కార్మికులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సూచించారు. డ్రైన్లలో వ్యర్థాలు వేసే కమర్షియల్ సంస్థలకు భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించారు.

అత్యాచారయత్నం కేసులో చర్యలు తీసుకోలేదు

● ఎస్పీ కార్యాలయం ఎదుట బాధితుల నిరసన

గుంటూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తన తమ్ముడిని కొడుతున్నారనే విషయం తెలుసుకొని వెళ్లిన తనపైన, మైనర్ అయిన తన కుమార్తెపైన అత్యాచారయత్నం చేసి, అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో నిందితులపై పోలీసులు ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని మేడికొండూరు మండలం సిరిపురం దళితవాడకు చెందిన బంకా కోటేశ్వరమ్మ ఆరోపిస్తూ బుధవారం ఎస్పీ కార్యాలయం నిరసన తెలియజేశారు. గత నెల 14న తన తమ్ముడిపై ఆయన భార్య, మరికొందరు విచక్షణా రహితంగా దాడి చేసి కొట్టారన్నారు. ఈ విషయం తెలుసుకొని తాను, తన కుమార్తె అక్కడకు వెళ్లామని అయితే తమపై రావినూతల జ్యోతి, రోశయ్య, సిద్ధల రోశయ్య, రమేశ్, బాలయేసు, నరేంద్ర, రోశయ్య భార్య తదితరులు విచక్షణా రహితంగా దాడి చేసి తమ దుస్తులు చించి అత్యాచారయత్నం చేశారని ఆరోపించారు. దీనిపై మేడికొండూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారే గాని ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి తమపై దాడి చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు.


ఎస్పీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బాధితులు

మాదకద్రవ్యాలు కలిగిన నలుగురి అరెస్టు

గుంటూరుకార్పొరేషన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలు కలిగిన నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. గుంటూరు ఆనందపేట్‌కు చెందిన షేక్ అబూబకర్, షేక్ ఇర్ఫాన్, లాలాపేటకు చెందిన పోకూరి దేవరాజు, నల్లచెరువుకు చెందిన షేక్ హుస్సేన్ మత్తుకు బానిసయ్యారు. వీరు గోవా నుంచి తెచ్చిన టిపెండ డోల్ మత్తుమందు బిళ్లలు, 1200 గ్రాముల గంజాయి, నిషేధిత ఇంజక్షన్లతో పొన్నూరు రోడ్‌లోని ఆంధ్ర ముస్లిం కాలేజీ వద్ద ఉన్నారనే సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకొని వీరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు గుంటూరు ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్ తెలిపారు.


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న గుంటూరు ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్, పాత గుంటూరు సీఐ వెంకట ప్రసాద్

5న జిల్లా స్థాయి పారా స్విమ్మింగ్ పోటీలు

గుంటూరు (తూర్పు), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5న శ్యామలనగర్‌లోని మున్సిపల్ స్విమ్మింగ్ పూల్‌లో సబ్ జూనియర్, సీనియర్ బాల, బాలికల విభాగాల్లో జిల్లాస్థాయి పారా స్విమ్మింగ్ ఎంపికల పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రధానకార్యదర్శి వై.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈ నెల 4వ తేదీ లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 7013569514 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

పేదలకు ఎన్టీఆర్ పింఛన్లు భరోసా

● పశ్చిమ ఎమ్మెల్యే గళ్మా మాధవి


పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ

గుంటూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి పేదవాడిని కంటికి రెప్పలా చూసుకోవడం బాధ్యతగా భావించి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో వారిని ఆదుకుంటోందని ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణతో కలిసి బుధవారం ఆమె నియోజకవర్గంలోని నల్లచెరువులో పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్మా మాధవి మాట్లాడుతూ, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఈ పింఛన్లు భరోసా ఇస్తున్నాయని, ఒక్క నెలకూడా ఆపకుండా, నిరాటంకంగా పింఛన్లు అందజేస్తున్నామని చెప్పారు. అనంతరం ఇటీవల మరణించిన ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకులు అంకిరెడ్డి రంగారావు, వడ్డెర సంఘం నాయకుడు తన్నీరు ఆంజనేయులు చిత్రపటాలకు ఎమ్మెల్యే మాధవి నివాళులర్పించారు.

గుంటూరు(తూర్పు) : ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ఆదేశాల మేరకు బుధవారం 15వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు సూరే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. సచివాలయ సిబ్బంది, కూటమి నాయకుల సహకారంతో పెన్షన్ల పంపిణీ దాదాపు పూర్తయిందని శ్రీనివాసరావు చెప్పారు. డివిజన్ పరిధిలో ఏ ఒక్క పెన్షన్ తొలగించలేదని, అసత్య ప్రచారాలను నమ్మొద్దని సూచించారు.

అమరావతికి మలేసియా బృందం

స్వాగతం పలికిన సీఆర్‌డీఏ అధికారులు

తుళ్లూరు అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): అక్టోబరు 1 నుంచి 5వరకు ఐదు రోజులపాటు రాజధాని అమరావతిలో పర్యటించేందుకు మలేసియా బృందం రాజధాని అమరావతికి చేరుకుంది. బృందంలోని సభ్యులైన మలేసియాలోని క్లాంగ్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యుడు వైవీ తువాన్ గణపతిరావు వీరమన్, మలేసియా-ఆంధ్ర బిజినెస్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి సతీశ రావు, వేంకటేశం బుధవారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. సీఆర్‌డీఏ అడిషనల్ కమిషనర్ అమిలినేని భార్గవ్‌తేజ సీఆర్‌డీఏ ఆఫీస్ మేనేజ్‌మెంట్ విభాగ డైరెక్టర్ వల్లభనేని శ్రీనివాసరావు, సీఆర్‌డీఏ కమ్యూనికేషన్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ జి.రామరాజు, డిప్యూటీ డైరెక్టర్ దక్షిణాసియా ఇన్వెస్టుమెంట్ ఇన్‌చార్జ్ ఎం.సిద్ధార్థవర్మ మలేసియా ప్రతినిధులకు బొకేలు ఇచ్చి స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు. అమరావతిలో అడుగుపెట్టిన మలేసియా ప్రతినిధులకు సీఆర్‌డీఏ సిబ్బంది సంప్రదాయ పద్ధతిలో తిలకం దిద్ది స్వాగతం పలికారు. అమరావతిలో పెట్టుబడులు పెట్టటానికి మలేసియా దేశం ఆసక్తిగా ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే అమరావతిలో మలేసియా బృందం అమరావతిలో పర్యటించనున్నట్లు తెలిపారు.



మలేసియా బృందానికి స్వాగతం పలుకుతున్న సీఆర్‌డీఏ అడిషనల్ కమిషనర్ భార్గవ తేజ

హాలీడే ఇన్ హోటల్ నిర్మాణానికి నేడు శంకుస్థాపన

తుళ్లూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ స్థాయి నగరంగా రాజధాని అమరావతి మాస్టర్ ప్లాన్ ప్రకారం రూపుదిద్దుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలు నిర్మాణ సంస్థలు అమరావతి అభివృద్ధి పనులను శరవేగంతో చేస్తున్నాయి. గురువారం లింగాయపాలెం రెవెన్యూలో హోటల్ రంగంలో ప్రఖ్యాతి గాంచిన హాలీడే ఇన్ సంస్థ 4స్టార్ హోటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనుంది. ఉదయం 11 గంటలకు ఈ హోటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

కనకదుర్గమ్మకు టీటీడీ పట్టు వస్త్రాలు

- బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు దంపతులు, తదితరుల సమర్పణ
- రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించాం: టీటీడీ బోర్డు సభ్యులు

తుళ్లూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): విజయవాడ ఇంద్రకీలాద్రి పర్వతంమీద ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారికి టీటీడీ బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడు సూచనల మేరకు టీటీడీ తరుపున సభ్యులు పట్టు వస్త్రాలు బోర్డు సభ్యులు బుధవారం సమర్పించారు. తుళ్లూరు మండలం రాజధాని గ్రామం దొండపాడు వాసి, నాట్కో ఫార్మా కంపెనీ ఉపాధ్యక్షుడు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు దంపతులు అమ్మవారికి బుధవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆయనతో పాటు బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, తమ్మిశెట్టి జానకీదేవి, హనుమశ్రీ ఉన్నారు. ఈ సందర్భంగా సదాశివరావు మాట్లాడుతూ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం వారు చేసిన ఏర్పాట్లు అన్నీ బాగున్నాయన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండటం కోసం.. రాజధాని అమరావతి అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడుకు తగిన శక్తి సామర్థ్యాలు ఇవ్వవ్వాలని కనకదుర్గమ్మ అమ్మవారిని వేడుకున్నట్లు బోర్డు సభ్యులు తెలిపారు.



విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న టీటీడీ బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు దంపతులు

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

పద్మశాలీ బహూత్తమ సేవా సంఘం అధ్యక్షుడిగా మారుతీరావు

మంగళగిరి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పాత మంగళగిరి పద్మశాలీ బహూత్తమ సేవా సంఘం (కల్యాణ మండపం) అధ్యక్షుడిగా మునగపాటి వెంకట మారుతీరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సంఘం ప్రతినిధులు ప్రకటించారు. ప్రధాన కార్యదర్శి మునగాల దుర్గాప్రసాద్, కోశాధికారిగా మాచర్ల నాగేశ్వరరావు, మరో 40 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు తెలిపారు. నూతన కమిటీ ప్రతినిధులకు సంఘ పెద్దలు అభినందనలు తెలియజేశారు.




మహిషాసుర మర్దినిగా మంగళగిరి దుర్గానగర్ కనకదుర్గమ్మ, కేఆర్ కొండూరు మహంకాళమ్మ

జయ జయహే మహిషాసుర మర్దిని

మంగళగిరి సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా మంగళగిరిలోని పలు ఆలయాల్లో అమ్మవార్లు బుధవారం వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. పాతమంగళగిరి దుర్గానగర్‌లో కనక దుర్గమ్మవారు, ఎర్రచెరువు వద్ద శ్రీకాళీమాత అమ్మవారు, స్టేషన్ రోడ్డులో శ్రీఅఖిలాండేశ్వరీ అమ్మవారు, మెయిన్‌బజారులో శ్రీకన్యకా పరమేశ్వరీ అమ్మవారు మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చారు. నృసింహాలయంలో శ్రీరాజ్యలక్ష్మీ అమ్మవారు, ఘాట్ రోడ్డులో శ్రీపద్మావతి అమ్మవారు చెంచులక్ష్మీ అలంకారంలో భక్తులతో పూజలందుకున్నారు.

● దుగ్గిరాల: మండలంలోని కేఆర్‌కొండూరు శ్రీమహంకాళీ అమ్మవారు, దుగ్గిరాల శ్రీగంగాపార్వతీసమేత శ్రీనాగేశ్వరస్వామివారి ఆలయంలో అమ్మవారు, పెదకొండూరులోని శ్రీకనకపుట్టలమ్మవారు, శృంగాపురంలోనూ శ్రీమహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు.

పింఛన్‌ను సద్వినియోగం చేసుకోండి



మంగళగిరిలో పింఛన్ పంపిణీ చేస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

మంగళగిరి సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా సూచించారు. మంగళగిరి పట్టణంలోని టిడ్కో గృహ సముదాయంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2,56,904 మంది రూ.111.34 కోట్ల మేర పింఛన్ పంపిణీ జరుగుతుందని చెప్పారు.

టిడ్కో కాలనీకి విచ్చేసిన కలెక్టర్ తమీమ్ అన్సారియాకు స్థానికులు తమ సమస్యలను విన్నవించారు. స్థానికంగా మౌలిక సదుపాయాల కొరత వుందని, మురుగు నీరు రహదార్లపై నిలిచిపోతోందని, కుక్కల బెడద ఎక్కువగా ఉందన్నారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని స్థానిక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్



రావెలలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

తాడికొండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పేద, మధ్య తరగతి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. జీఎస్టీ మినహాయింపులపై తాడికొండలో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై బుధవారం అవగాహన నిర్వహించారు.

● ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో పేదలను ప్రభుత్వం ఆదుకుంటోంని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. బుధవారం తాడికొండ మండలం రావెల, పాములపాడు గ్రామంలో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ కూటమి నాయకులతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు.

● మేడికొండూరు: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జీఎస్టీ తగ్గింపుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన రైతులతో, వ్యాపార వర్గాలతో మాట్లాడారు. ఈ కార్యక్రమం సందర్భంగా టీడీపీ కార్యకర్తలు రెండు వర్గాలుగా విడిపోయి ఘర్షణకు దిగారు. దీనిపై పోలీసులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

అమరావతి జీవనభృతి పింఛన్ అందజేత

తుళ్లూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): భూమిలేని నిరుపేదలకు నెలకు రూ.5వేలు ఇచ్చే అమరావతి జీవన భృతి పింఛన్‌ను, సామాజిక పింఛన్లతో పాటు 1వ తేదీనే ప్రభుత్వ యంత్రాగం అందజేస్తోంది. 17,596 కుటుంబాలకు గాను బుధవారం 97శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేశారు.

క్లుప్తంగా...

పెదనందిపాడు, అక్టోబరు, 1 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంకు వారి సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ పెదనందిపాడు ఆధ్వర్యంలో గురువారం స్థానిక అశోకా పాఠశాలలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు చిన్నం శ్రీనివాసరావు తెలిపారు.

● పెదనందిపాడు: ఎస్సీ కాలనీలోని పాఠశాలలో స్వస్థ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ వారు బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యాధికారి ప్రియంవద, రాకేష్, చరణ్‌లు 151మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు.

● ప్రత్తిపాడు: జీఎస్టీ తగ్గింపుపై మండల కేంద్రం ప్రత్తిపాడులో గురువారం ట్రాక్టర్లతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయశాఖ అధికారి షేక్ సుగుణాబేగం, ఎంపీడీవో శివపార్వతి, మల్లాయపాలెం పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ కుర్రి సుబ్బారెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

● పెదనందిపాడు: సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్‌పై బుధవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు కె.రాంబాబు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

● వట్టిచెరుకూరు: వట్టిచెరుకూరు ఎంపీటీసీ భీమినేని కోటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి చందోలు సునీత, వీపీవోలు, రైతులతో కలసి జీఎస్టీ తగింపుపై ర్యాలీ నిర్వహించారు.

● తాడేపల్లి: మండలంలోని చిర్రావూరులో వ్యవసాయ శాఖ అధికారులు ఏడీఏ పి శ్రీనివాసరావు, హార్టికల్చరల్ అధికారిణి దీపిక, వెటర్నరీ డాక్టర్ సురేష్‌లు స్థానిక రైతులు, గ్రామస్థులకు జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించారు.

● కాకుమాను: మండల వ్యవసాయశాఖ అధికారి సుధాకర్ మండల పరిధిలోని గార్లపాడులో బుధవారం రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాల పంపిణీ చేశారు.

● దుగ్గిరాల: జీఎస్టీ తగ్గింపుపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ పశుసంవర్ధకశాఖ ఏడీఏ అన్నపూర్ణ, సుధాకర్, ఏవో ఆర్.విజయబాబు ఎంపీపీ ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, ఏఈఈ ప్రజ్ఞాన్‌బాబు, వీపీఏలు, బుధవారం ర్యాలీ నిర్వహించారు.

● ప్రత్తిపాడు: స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం గురువారం నిర్వహించారు. డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఈ నెల 30వరకు గ్రామాల్లో వృద్ధుల కోసం ప్రత్యేకంగా ఆరోగ్య వైద్యశిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న రెండో ప్రమాద హెచ్చరిక

తాడేపల్లి టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం బ్యారేజి వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతుండడంతో దిగువ నది తీర ప్రాంత వాసులు, లంక భూముల రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఎగువన నుంచి 6 లక్షల 08 వేల 223 క్యూసెక్కుల వరద నీరు బుధవారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్టు ఇరిగేషన్ జేఈ రాజేష్ తెలిపారు. రిజర్వాయర్‌లో 15.3 అడుగుల నీటిమట్టం కొనసాగుతోంది.



ముగిసిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీ

మంగళగిరి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి డాన్‌బోస్కో తెలుగు మీడియం హైస్కూల్ స్వర్ణోత్స వాల సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీ బుధవారంతో ముగిసింది. అనంతరం విజేత లకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్ర మంలో మంగళగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్, మంగళగిరి రూరల్ సీఐ వై.శ్రీనివాసరావు, ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్, టీడీపీ ఎస్సీ సెల్ గుంటూరు పార్లమెంటు అధ్యక్షుడు వేమూరి మైనర్‌బాబు, అమరావతి జేఏసీ నేత ఆకుల ఉమామహేశ్వరరావు, వల్లభనేని భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులను ఉపేక్షించేది లేదు: ఎస్పీ వకుల్ జిందాల్

మంగళగిరి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అసాంఘిక శక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు. మంగళగిరి పట్టణ, రూరల్ పోలీసు స్టేషన్లను బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్‌లో పలు రికార్డులను తనిఖీ చేసి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మీడియాతో మాట్లాడుతూ భూ కబ్జాలు, సెటిల్‌మెంట్లు, గంజాయి రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. మంగళగిరి పరిధిలో గంజాయి, ట్రాఫిక్ సమస్యలను ప్రధానంగా గుర్తించామని, వాటి నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేస్తూ ప్రజా జీవనానికి ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం పోలీసులకు ఇవ్వాలని కోరారు. ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించామన్నారు.



చిరు వ్యాపారులకు మంత్రి లోకేశ్ చేయూత

మంగళగిరి సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ సహకారంతో మంగళగిరి మండలం నవులూరుకు చెందిన ఇద్దరు చిరు వ్యాపారులకు బుధవారం తోపుడు బండ్లు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన గంజిల పాండురంగారెడ్డి, దాకూరి ఈశ్వరమ్మలకు స్థానిక నేతలు తోపుడు బండ్లను అందజేశారు. తమ జీవనోపాధికి అవసరమైన తోపుడు బండ్లను అందజేసిన మంత్రి లోకేశ్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, నేతలు మల్లవరపు వెంకట్, రుద్రు కోటేశ్వర రావు, వే మూరి మైనర్ బాబు, రుద్రు నాగరాజు, రుద్రు శ్రీనివాసరావు, కొత్తా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.
















బార్ పరీక్షకు విజయవాడ కేంద్రాన్ని పునరుద్ధరించాలి

దుగ్గిరాల, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియాబార్ ఎగ్జామ్ రాసే అభ్యర్థులకోసం విజయవాడ కేంద్రాన్ని పునరుద్ధరించాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.







పోలీసు సిబ్బందిపై దాడి ఘటనలో ఇద్దరిపై కేసు

పెదనందిపాడు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడికి పాల్పడిన ఇద్దరిపై బుధవారం పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం ఏఎస్ఐ బాలశౌరి, పీఎ్ సఐ రవీంద్రారెడ్డి, హోంగార్డు సాల్మన్‌రాజులు మంగళవారం రాత్రి పాతబస్టాండ్ సెంటర్లో గస్తీ నిర్వహిస్తూ వరగానిలో ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో పని చేస్తున్న బాపట్ల జిల్లా గొడవర్రుకు చెందిన ఎం.ఆనంద్‌బాబు, విశ్వేశ్వరవరంనకు చెందిన కె.అజయ్‌ల వాహనపత్రాలు తనిఖీ చేసి వివరాలు అడిగారు. దీంతో వారు దుర్భాషలాడి, ఏఎస్ఐ, పీఎస్ఐలపై దాడి చేసి చేతిలో ఉన్న సెల్‌ఫోన్‌ను పగులగొట్టారు. దీనిపై ఏఎస్ఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ మధుపవన్ కేసు నమోదుచేస్తున్నట్లు తెలిపారు.



ఎన్నికల హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం : ధూళిపాళ్ళ

పొన్నూరుటౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను చిత్తశుద్ధితో అమలు చేయడానికి నిదర్శనం డీఎస్సీ అభ్యర్థుల నియామకమేనని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. చింతలపూడి డీవీసీ కల్యాణమండపంలో బుధవారం ఇటీవల డీఎస్సీ నియామకంలో ఉద్యోగాలు పొందిన 41 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కూటమి పార్టీలు ఎన్నికల సందర్భంగా మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ఇచ్చిన హామీని అమలు చేసి రాష్ట్రంలో 13 వేల మందిని ఉపాధ్యాయులుగా నియమించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు కూటమి పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

● చేబ్రోలు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : చేబ్రోలు మండలం వడ్లమూడి, గరువుపాలెం ప్రాంతంలో వృద్ధులు, దివ్యాంగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఇంటి వద్దకే పెన్షన్లు అందించే కార్యక్రమంలో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వడ్లమూడి గ్రామంలో 1319 మంది లబ్ధిదారులకు ప్రతి నెలా మొత్తం రూ.54.84 లక్షల పెన్షన్ సొమ్మును సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

అంగన్వాడీ కేంద్రం ప్రారంభం

చేబ్రోలు మండలం గరువుపాలెం గ్రామంలో కొత్తగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని పొన్నూరు ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ బుధవారం ప్రారంభించారు. తుళ్లూరు కృష్ణచైతన్య, వారి మిత్ర బృందం సుమారు రూ.3 లక్షల వ్యయంతో ఈ అంగన్వాడీ కేంద్రాన్ని ఆధునిక సౌకర్యలతో తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, స్థానికులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గాంధీ జయంతికి మాంసాహార విక్రయాలు బంద్

తెనాలి అర్బన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : గాంధీ జయంతి పురస్కరించుకుని పట్టణంలో మాంసాహార విక్రయాలు చేయకూడదని హెల్త్ ఆఫీసర్ మొవ్వా యేసుబాబు చెప్పారు. పట్టణంలోని మాంసం దుకాణాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. గురువారం మాంసం విక్రయాలు చేయవద్దని, నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు, జరిమానా ఉంటాయని తెలిపారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గురువారం పట్టణంలో తనిఖీలు నిర్వహించాలన్నారు.

సేవా భావం అలవర్చుకోవాలి

పొన్నూరుటౌన్, అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గోవాడ చలపతిరావు అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం 31, 23వ వార్డుల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోవాడ వెంకట కృష్ణారావు, కలపాల శ్రీనివాసరావు, తోట జనార్ధన్‌రావు, గురుబాలు, తన్నీరు శివరామకృష్ణ, గుడివాడ పవన్, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

హాస్యనటుడు అల్లు వర్ధంతి

తెనాలి అర్బన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : గాంధీనగర్‌లోని ఇస్కఫ్ కార్యాలయంలో హాస్యనటుడు అల్లు రామలింగయ్య వర్ధంతి బుధవారం నిర్వహించారు. సీపీఐ సీనియర్ నాయకుడు పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విలువలు, సంప్రదాయాలతో కళారూపాలను రూపొందిస్తే తప్పక ఆదరణ పొందుతారని ఆయన చెప్పేవారన్నారు. మాణిక్యాలరావు, బి.కృష్ణ, నీలాంబరం, విజయలక్ష్మి, అనురాధ, మౌనిక పాల్గొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు



సూర్య శిల్పశాలలో ధ్యానగాంధీ విగ్రహం రూపకల్పన



శిల్పులు రూపొందించిన గాంధీ విగ్రహం

తెనాలి అర్బన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సూర్య శిల్పశాలలో ధ్యానగాంధీ విగ్రహాన్ని శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర, శ్రీహర్ష రూపొందించారు. మహాత్మాగాంధీ 156వ జయంతి పురస్కరించుకుని విజయవాడ గాంధీ హిల్స్‌లో ఆవిష్కరించేందుకు ఈ విగ్రహాన్ని తయారు చేశారు. 10 అడుగుల ఎత్తులో తయారు చేసిన విగ్రహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం గాంధీ జయంతి పర్వదినం రోజున ఆవిష్కరించనున్నారు.

విద్యుత్ శాఖ ఈఈగా సత్యనారాయణ

తెనాలి అర్బన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ శాఖ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా అక్కల సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అమరావతి సీఆర్‌డీఏ నుంచి బదిలీపై ఆయన వచ్చారు. ఇప్పటి వరకు పని చేసిన ఈఈ చిరంజీవి పదోన్నతిపై ఎస్ఈగా విజయవాడ కార్పొరేట్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. నూతన ఈఈకి ఏడీఈ అశోక్‌కుమార్, ఏఈలు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. డివిజన్‌లో ఎక్కడా ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూస్తామని, విద్యుత్ శాఖ అభివృద్ధికి కృషి చేస్తామని ఈఈ చెప్పారు.

పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్



తూములూరులో పెన్షన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి, జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా

కొల్లిపర, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని తూములూరులో బుధవారం జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, టీడీపీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి పెన్షన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవారి సంక్షేమం గురించి ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ రాజేష్, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి, టీడీపీ నాయకులు చాగంటి నారాయణరెడ్డి, కంచర్ల అమృతరాజు, దాసరి నరసయ్య, షేక్ రఫీ, కొల్లి కోటిరెడ్డి పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు మార్చురీ వ్యాన్ వితరణ

తెనాలి అర్బన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : హార్వెస్ట్ ఇండియా సహకారంతో జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు మార్చురీ వ్యాన్ వితరణ ఇచ్చారు. వైద్యశాలలో బుధవారం వాహన పత్రాలను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా వైద్యులకు అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాలను కత్తెర సురేష్‌కుమార్, క్రిస్టినా దంపతులు బాధ్యతతో నిర్వహిస్తున్నారని అభినందించారు. వైద్యశాలలో మార్చురీ వ్యాన్ అవసరమని గుర్తించి ఆ దిశగా ప్రయత్నించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సుద్దపల్లి నాగరాజు, మహ్మద్ ఖుద్దూస్, నలుకుర్తి రమేష్ పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

తెనాలి అర్బన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బీజేపీ సీనియర్ నాయకుడు అనంతాచార్యులు చెప్పారు. పాత ప్రభుత్వ వైద్యశాలలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బుధవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో యడ్లపాటి స్వరూపారాణి, కఠారి వాసుదేవనాయుడు, బాలు, సాయికృష్ణ, కామేశ్వరరావు, డాక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.

తెనాలికి సబ్ డివిజన్ ఆఫీసు మార్పు

తెనాలి అర్బన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : కొల్లిపరలో ఉన్న విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం, సబ్ ఈఆర్వో కార్యాలయాలను తెనాలి చెంచుపేటకు మార్చారు. సబ్ డివిజన్ పరిధిలోకి కొల్లిపర, చేబ్రోలు, తెనాలి రూరల్ మండలాలు రావడంతో వినియోగదారుల సౌకర్యార్థం చెంచుపేటలో ఈ కార్యాలయాలను ఏర్పాటు చేశారు.

సచివాలయ ఉద్యోగుల నిరసన


తెనాలి అర్బన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : నల్లబ్యాడ్జీలు, నల్లచొక్కాలు ధరించిన సచివాలయ ఉద్యోగులు నిరసన తెలిపారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని బుధవారం పింఛన్లు పంపిణీ చేశారు.

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



నూతనంగా ఎన్నికైన వారితో పార్టీ నాయకులు

తెనాలి అర్బన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని టీడీపీ పట్టణ అధ్యక్షులు మహ్మద్ ఖుద్దూస్ చెప్పారు. నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ అనుబంధ సంఘాలకు ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం గత పాలన విధ్వంసంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తినప్పటికీ అన్నింటిని అధిగమించి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తుందన్నారు. పార్టీ నాయకులు వంగా సాంబిరెడ్డి, జొన్నాదుల మహేష్, భీమవరపు చినకోటిరెడ్డి, అన్నం పిన్నారావు, అశోకవర్ధన, తెలుగు యువత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోగంటి రోహిత్, పూర్ణ, తెలుగు మహిళ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మకాయల రమ్య, సాయిభావన, తెలుగు రైతు అధ్యక్ష, కార్యదర్శులు ఈదర పూర్ణచంద్, లింగం సాయి, అంగన్‌వాడీ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వంగా రమాదేవి, సాయివాణి, ఎస్‌సీ సెల్ అధ్యక్ష, కార్యదర్శులు బండికళ్ల ప్రసాద్, రమేష్‌బాబు, క్రిస్టియన్ సెల్ అధ్యక్ష, కార్యదర్శులు రవీంద్రబాబు, పేతురు, స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అన్వేష్, నిఖిల్, ఎస్‌టి సెల్ అధ్యక్షులు రాజానాయక్, బీసీ సెల్ అధ్యక్ష, కార్యదర్శులు గిరి గణేష్, రవి, వాణిజ్య విభాగం అధ్యక్ష, కార్యదర్శులు హరికిషోర్, హనుమంతరావు, లీగల్ సెల్ అధ్యక్ష, కార్యదర్శులు రాజారామ్, వెంకటేశ్వరరావు, హరిప్రసాద్ పాల్గొన్నారు.








కొల్లిపర సమీపంలో వరద నీటిలో తేలియాడుతున్న పసుపు పంట


వరదనీటికి మునిగిన పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి, జడ్పీ చైర్‌పర్సన్ క్రిస్టీనా

శాంతించిన కృష్ణమ్మ

● **నీటిలో తేలియాడుతున్న వాణిజ్యపంటలు**

కొల్లిపర, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఉగ్రరూపం దాల్చిన కృష్ణమ్మ బుధవారం సాయంత్రానికి శాంతించినా కృష్ణానదికి వరద ఉధృతి తగ్గినప్పటికి నది పరివాహక ప్రాంతాలు కృష్ణమ్మ ఉగ్రరూపాన్ని ఇంకా వీడలేదు. ఎగువ నుంచి వస్తున్న వరద స్థిరంగా ఉన్నప్పటికి ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు 6 లక్షల 5 వేల క్యూసెక్కుల స్థాయిలోనే వరదనీరు ప్రవహించడంతో లంక గ్రామాలు ముంపు నుంచి బయటపడలేదు. మండలంలో పిడపర్తిపాలెం, కొల్లిపర, హనుమాన్‌పాలెం గ్రామాల పరిధిలోని వాణిజ్య పంటలు వరద నీటిలో మునిగిపోయాయి. వాణిజ్య పంటలు పసుపు, అరటి, కంద, మినుము, కూరగాయలు మూడు రోజుల క్రితమే పూర్తి స్థాయిలో నీటమునగటంతో పంటలు చేతికి వచ్చే పరిస్థితిలేదని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పసుపు, కంద పంటలు నీటిలో మునిగి ఉంటే దుంప కుళ్లిపోయి మొక్కలు చనిపోతాయని రైతులు తెలుపుతున్నారు.

వరదలకు అన్ని జాగ్రత్తలు తీసుకున్న ప్రభుత్వం : ఆలపాటి

కృష్ణానదికి వరద ఉధృతి పెరుగుతుందని భావించిన కూటమి ప్రభుత్వం ముందు జాగ్రత్తగా తగిన చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బొమ్మువానిపాలెం, కొల్లిపర గ్రామాల్లో వరద ముంపునకు గురైన పసుపు, అరటి, కంద, మినుము పంటలను ఎమ్మెల్సీ ఆలపాటి, జడ్పీ చైర్‌పర్సన్ క్రిస్టీనా, టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం బొమ్మువానిపాలెంలో గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వరదల వల్ల వాణిజ్య పంటలకు కొంత మేర నష్టం జరిగిందని ఆ నష్టం గురించి ఎప్పుడుకప్పుడు ఉన్నతాధికారులకు వివరించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, సర్పంచ్‌లు కొల్లి రజనీ, పాలడుగు జోగేంద్ర, టీడీపీ రాష్ట్ర నాయకులు కత్తెర సురేష్‌కుమార్, దుగ్గిరాల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి, టీడీపీ నాయకులు చాగంటి నారాయణరెడ్డి, కొల్లి కోటిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు మొవ్వా రాజా, బొల్లు యోగానంద చటర్జీ తదితరులు పాల్గొన్నారు.

మహిషాసురమర్దినిగా దుర్గమ్మ


శివాజీచౌక్ లో మహిషాసురమర్దినిగా అమ్మవారు


కాళికాదేవిగా దర్శనమిస్తున్న శ్రీ కనకదుర్గ భవాని అమ్మవారు

తెనాలి అర్బన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : శ్రీదేవి శరన్నవ రాత్ర ఉత్సవాలలో అమ్మవారిని బుధవారం మహిషాసురమర్దినిగా అలంకరించారు. బోసురోడ్డులోని శ్రీవాసవీ ఆలయం, మారీసుపేట శివాలయం, రామలింగేశ్వరపేట, పాత శివాలయం, చినరావూరు సోమేశ్వరాలయం, పాత శివాలయం, అష్టలక్ష్మి ఆలయం, శివాజీచౌక్ కాళీమాత ఆలయం, బాలత్రిపురసుందరి ఆలయంలో అమ్మవార్లు భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. మారీసుపేట అప్పలస్వామి ఆలయం, రామలింగేశ్వరస్వామి ఆలయంలో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. విశాలాక్షి, సుజాత, ఉమామహేశ్వరి, వరప్రసాద్ కొలువు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఈవో హరిప్రసాద్ పాల్గొన్నారు.

● పొన్నూరుటౌన్ : పట్టణంలోని జీబీసీ రోడ్డులో ఉన్న కనకదుర్గ భవాని ఆలయంలో అమ్మవారు మహాంకాళికాదేవిగా భక్తులకు అభయం ఇచ్చింది. ఈ సందర్భంగా ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు మహిళల చేత నిర్వహించారు. పట్టణంలోని కోదండ రామాలయంలో, సహస్రలింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతీదేవి, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, శ్రీ తోటమ్మ తల్లి, కాశీ విశాలాక్షమ్మ, చింతలపూడి భ్రమరాంబదేవి, నిడుబ్రోలు రాజరాజేశ్వరిదేవి, మహిషాసుర మర్దినిదేవిగా అలంకరించారు.

● కొల్లిపర : కొల్లిపర శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో, శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ జనార్ధనస్వామి ఆలయంలో, శ్రీ ఆర్యవైశ్య కల్యాణ మండపంలో, శ్రీవీరభద్రస్వామి కాలనీలో, మున్నంగి శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని శ్రీ మహిషాసురమర్దినిగా అలంకరణ చేశారు. వల్లభాపురం, తూములూరు, దావులూరిపాలెం, దావులూరు, హనుమాన్‌పాలెం, అన్నవరం, అత్తోట, చివలూరు గ్రామాల్లోని శివాలయాల్లో అమ్మవారిని శ్రీ మహిషాసురమర్దినిదేవిగా అలంకరించారు.

● పెదకాకాని : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలోని భ్రమరాంబ అమ్మవారు బుధవారం మహిషాసురమర్దని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట గల శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో అమ్మవారు దుర్గిలక్ష్మి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు.


మహిషాసురమర్దని అలంకారంలో భ్రమరాంబ అమ్మవారు

సూపర్ జీఎస్టీతో వ్యవసాయ పరికరాల ధరలు తగ్గింపు

పొన్నూరుటౌన్, అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్ర పరికరాల ధరలు తగ్గినట్లు వ్యవసాయ శాఖ ఎడీఏ వీ రామకోటేశ్వరి తెలిపారు. వడ్డిముక్కల, నిడుబ్రోలు గ్రామాల్లో బుధవారం వాణిజ్య పన్నుల శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. కమర్షియల్ టాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఎల్.రాధిక, ఏవో వెంకటేశ్వరరావు, కమర్షియల్ టాక్స్ అధికారులు ఏ జీకే కిషోర్, వై.పద్మజ, విస్తరణ అధికారి ఐ.శ్రీకాంత్, ఎంపీఈవోలు సురేష్ బాబు, రేష్మా తదితరులు పాల్గొన్నారు.

● పెదకాకాని: సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌తో రైతులకు మేలు కలుగుతుందని పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కేవీవీ సత్యనారాయణ అన్నారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం తక్కెళ్ళపాడు రైతు సేవా కేంద్రంలో జరిగింది.

● చేబ్రోలు : సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమం చేబ్రోలులో జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పి.ప్రియదర్శిని, ఎంపీడీవో ఊహారాణి, తహసీల్దార్ శ్రీనివాస్, ఏఈఓ మోహన్, తెలుగుదేశం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

వృద్ధుల సంరక్షణ చట్టం అమలు చేస్తాం

తెనాలి అర్బన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : వృద్ధుల సంరక్షణ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేస్తామని తహసీల్దార్ కెవి గోపాలకృష్ణ చెప్పారు. చెంచుపేట అమరావతి కాలనీలో బుధవారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు పరుచూరి మల్లికార్జునరావు, ఎస్.మల్లికార్జునరావు, దేవభక్తుని సుబ్బారావు, ఉప్పల సాంబశివరావు, కావూరి జ్ఞానదేవ్‌లను సన్మానించారు. తహసీల్దార్‌ను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

● వైద్యశాలలో వయో వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాల జనరల్ మెడిసిన్ వైద్యులు వినీల్, సూపరింటెండెంట్ సౌభాగ్యవాణి, వైద్యులు దీపక్, గణేష్‌రెడ్డి, అపర్ణ పాల్గొన్నారు.

స్థానిక కవిరాజా పార్కులో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేసన్ సమావేశం బుధవారం నిర్వహించారు. మొవ్వా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహసీల్దార్ కెవి గోపాలకృష్ణ, మానవత సంస్థ చైర్మన్ కొలసాని రాంచంద్, పూర్ణచంద్రరావు, కోటిరెడ్డి, ఈశ్వర్‌చంద్, చలమయ్య పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్‌లను సన్మానించారు.

● పొన్నూరుటౌన్ : నిడుబ్రోలు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్ ఖాన్ పాల్గొన్నారు.

దర్శకుడు సాంబయ్యకు వరప్రసాద్ రంగస్థల పురస్కారం

తెనాలి అర్బన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ నటులు, రంగస్థల దర్శకుడు నూతలపాటి సాంబయ్యకు వేద గంగోత్రి వరప్రసాద్ జాతీయ రంగస్థల పురస్కారం ప్రదానం చేశారు. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న వీణా అవార్డ్స్ 2025 నాటకోత్సవాలలో బుధవారం ఆయనను ఘనంగా సన్మానించారు. కళల కాణాచి ఆర్ఎస్ఆర్ గ్రీన్ వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నాటకోత్సవాలలో ఒక పద్య నాటకం, సాంఘిక నాటకం, నాటిక ప్రదర్శించారు. సభలో పురస్కార గ్రహీత సాంబయ్య, మహిళ కమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, వేద గంగోత్రి ఫౌండేషన్ ఎండి రవితేజ, ఆంజనేయులు నాయుడు, కందిమళ్ల సాంబశివరావు, ముద్దా వెంకటరామారావు ప్రసంగించారు. సినీ రచయిత సాయిమాధవ్, గోపరాజు విజయ్, దేవరపల్లి భవాని, మల్లేశ్వరరావు, రమేష్, మధుకర్, హకీంజాని తదితరులు పర్యవేక్షించారు.

డాక్టర్ శారదకు పైలెట్ కమ్యూనిటీ హెల్త్ ప్రాజెక్టు

తెనాలి అర్బన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో విస్తృత వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ శారద సర్వీస్ సొసైటీ నిర్వాహకులు డాక్టర్ శారదకు కమ్యూనిటీ హెల్త్ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అందించింది. కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మిషన్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై బుధవారం సొసైటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహిళ కమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, డాక్టర్ శారదను అభినందించారు. తహసీల్దార్ కెవి గోపాలకృష్ణ, పావులూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భక్తులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

తెనాలి అర్బన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని దేవీ మండపాల్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. శివాజీ చౌక్‌లో బుధవారం రాత్రి కళాకారుడు, గాయకులు ఓబులశెట్టి రమేష్ అన్నమయ్య కీర్తనలు, భక్తి గీతాలు ఆలపించారు. దసరా ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గుమ్మడి రమేష్, యర్రు శ్రీనివాసరావు ఆయనను ఘనంగా సన్మానించారు. పాటిబండ్ల గోపి, నక్కా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. బోసురోడ్డులోని శ్రీవాసవీ ఆలయంలో, మారీసుపేట శివాలయంలో, దేవీచౌక్‌లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

ఈద్గాకు ధూళిపాళ్ళ రూ.15 లక్షల సహాయం

పొన్నూరుటౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం వేజెండ్ల గ్రామంలో ఈద్గాకు 11 సెంట్ల స్థలం కొనుగోలుకు ఎమ్మెల్యే రూ.15 లక్షల వ్యక్తిగత నిధులు అందజేయడం అభినందనీయమని ముస్లింలు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్లల సమావేశంలో మైనారిటీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్ ఖాన్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు మగ్బుల్ బేగ్, మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ బాజీ సాహెబ్, జమాయతే ఉలేమా అధ్యక్షుడు షేక్ రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

రహదారులు ధ్వంసం చేస్తే కఠిన చర్యలు

పొన్నూరుటౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : రహదారులు ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఎం.రమేష్‌బాబు అన్నారు. బాపట్ల రోడ్డులో సత్య షోరూం నిర్వాహకులు రహదారిని పగలగొట్టినట్లు గుర్తించి కమిషనర్ జరిమానా విధించారు.